
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
గురువారం, 1 మే 2025



యాసంగి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

» వీసీ ద్వారా సమీక్షించిన మంత్రులు తుమ్మల, ఉత్తమ్

ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.



ఉత్తీర్ణతలో ఉత్తమం

» 21వ స్థానంలో ఖమ్మం, 27వ స్థానంలో భద్రాద్రి జిల్లా

» 'పది' ఫలితాల్లో ఐదేళ్ల కంటే మెరుగైన ఫలితాలు

ఖమ్మం/కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. ఖమ్మం జిల్లాలో గడిచిన పదేళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా (కరోనా సంవత్సరాలు మినహా) అత్యధికంగా పాసయ్యారు. జిల్లాలో మొత్తం 16,391 మంది విద్యార్థులు హాజరుకాగా 15,485 (94.47శాతం) మంది ఉత్తీర్ణత సాధించి 21వ స్థానంలో నిలిచింది. వారిలో 8,408 మంది విద్యార్థులకుగాను 7,858 మంది, 7,983 మంది బాలికలకుగాను 7,627 మంది ఉత్తీర్ణులయ్యారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 91.49 శాతం ఉత్తీర్ణతతో 27వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 26వ ర్యాంకు ఉండగా..ఈ ఏడాది 1.10శాతం ఉత్తీర్ణత పెరిగింది కానీ ర్యాంకుల సాధనలో చతకిలబడింది. జిల్లావ్యాప్తంగా 12,250మంది పరీక్షలకు హాజరవగా.. 11,208 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 5,971 మందికి 5,320(89.10శాతం) మంది, 6279 మంది బాలికలకుగాను 5888(93.77శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 299పాఠశాలలగాను 78పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఖమ్మం బీసీ గురుకులాలకు సంబంధించి మొత్తం 1,351 మంది విద్యార్థులకుగాను 1,314 (97.26 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 22 బీసీ గురుకుల పాఠశాలల్లో 10 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. మిగిలిన 12 పాఠశాలల్లో 97 శాతం పైగా ఉత్తీర్ణత నమోదైంది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మొత్తం 923 మంది విద్యార్థులకుగాను 900 (97.50 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 12 పాఠశాలలకుగాను నాలుగు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1,070 కోట్ల ఆర్థికసాయం

» పేదలకు సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యం

» రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు వైద్యసాయం నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్‌కింద ఇప్పటి వరకు రూ.1,070 కోట్ల ఆర్థిక సాయం అందించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు, 35మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతు పేదలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. నాటి పాలకులు వైద్యరంగాన్ని విస్మరించాలని కనీస నిధులు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పెద్దఎత్తున రూ.1,070 కోట్లు కేటాయింపులు జరిపిందని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదకుటుంబాలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో పరిమితిని రూ.10లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, 500కే గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఈసందర్భంగా ప్రజలనుంచి మంత్రి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.




ముగిసిన 'భూ భారతి' సదస్సులు

నేలకొండపల్లి, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్17నుంచి ప్రారంభమైన భూ భారతి చట్టంపై అవగాహనా సదస్సులు బుధవారంతో ముగిశాయి. రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో నాలుగు మండలాలను ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు గ్రామాలుగా ప్రకటించగా, నేలకొండపల్లిని ప్రభుత్వం ఎంపిక చేసింది. 23 రెవెన్యూ గ్రామాలు, 32 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సదస్సులకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. 30వ తేదీ వరకు 2,690 వరకు దరఖాస్తులు రాగా 2,366 సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. సాదాబైనామాలకు సంబంధించి 1,015 దరఖాస్తులు వచ్చాయి.



శ్రామిక జనావళి గుండె చప్పుడు 'మేడే'

ఇల్లెందు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఎనిమిది గంటల పనిదినం కోసం మహోన్నత పోరాటం చేసి ప్రాణాలుఫణంగా పెట్టి హక్కులు సాధించుకున్న కార్మికవర్గం గురువారం ప్రపంచ వ్యాప్తంగా మేడే జరుపుకొంటుంది. చికాగోలో కార్మిక యోధులు నెత్తురు చిందించి సాధించిన కార్మిక వర్గ హక్కులు తిరిగి ఒక్కొక్కటిగా హరించుకుపోతున్న పరిణామాలతో మరో పర్యాయం చికాగో కార్మిక యోధుల స్ఫూర్తితో కార్మిక వర్గం పోరుబాటకు దారులేస్తుంది.



పది ఫలితాల్లో న్యూవిజన్ ప్రభంజనం



విద్యార్థులతో న్యూ విజన్ యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాలలో ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల చైర్మన్ సీహెచ్‌జీకే. ప్రసాద్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఆర్. భవ్య 589 మార్కులతో రికార్డు నెలకొల్పిందని అన్నారు. 464 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 184 మంది 550 పైగా మార్కులు సాధించారని, 500ల నుంచి 449 మధ్య మార్కులు సాధించిన వారు 215 మంది, మిగిలిన వారంత 400లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 52 మంది విద్యార్థులు గణితంలో నూరు శాతం మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్. కార్తీక్, డైరెక్టర్ గోపిచంద్, ప్రిన్సిపాల్ ఎండి. అబాద్ అలీ పాల్గొన్నారు.

న్యూఇరా విద్యార్థుల సత్తా



విద్యార్థులతో న్యూఇరా యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని న్యూఇరా పాఠశాల విద్యార్థులు విజయదుంధుభీ మోగించారని పాఠశాల చైర్మన్ ఐవి. రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావులు తెలిపారు. పాఠశాలకు చెందిన డి. రుచిత 588, ఎం. వినిత్ 580, బి. హారిక 563, శ్రీవిద్య 562, వంటి అత్యుత్తమ మార్కుల తోపాటు 52 మందికి 500ల పైగా మార్కులు సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు.

హార్వెస్ట్ ఉన్నత శ్రేణి ఫలితాలు



హార్వెస్ట్ విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు పదిలో ఉన్నత శ్రేణి ఫలితాలు సాధించారని విద్యా సంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్‌కె. మాహిజూహ 569, జి. జోత్న 565, జి. సుభాష్ చంద్ర 564, కె. జస్విత 561, డి. వేదర్ష 558, ఎ. మౌక్తిక 557, జె. సంపత్ కుమార్ 557, వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. 59 మందికి 500ల మార్కుల పైగా సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

శ్రీచైతన్య జయకేతనం



విక్టరీ సింబల్‌తో శ్రీచైతన్య యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. పాఠశాలకు చెందిన ముత్యాల. అఖిలేష్ 592, శ్రీ మనోగ్న 586, వర్ష ప్రసూన 585, నక్కా. విశాల్ 584, జిల్లెల. శ్రీవిద్య 583, సాయి అంజనీ 583, ఏమేష్‌చంద్ర 582, వర్షిని 582, నాగశారణ్య, యాశశ్విని, 582, అక్షయ, అక్షర, లక్ష్మీ తానుజ 581, బాలత్రిలోక్య , శెరిన, అక్షయ 580 మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్‌కాలనీ విజయకేతనం



విద్యార్థులతో డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని రెజొనెన్స్ శ్రీనగర్‌కాలనీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీదర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. పాఠశాలకు చెందిన యండి. సుమయ ఫిర్థాస్ 578, డి. రుష్విణి 577, బి. ప్రతిబ 575, కె. గాయత్రి తన్విష 574, యస్‌కె. అష్రఫ్ 573, డి. శ్రీవల్లి 573, సిహెచ్. హసిని 572 కె. ప్రణవ్ 571 వంటి మార్కులు తోపాటు 15 మంది 550కి పైగా మార్కులు, 28 మందికి 540కి పైగా, 40 మందికి 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు.

సర్వజ్ఞ ప్రభంజనం

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాలలో ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి. నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. పాఠశాలకు చెందిన ఆర్. వేదనందన 588, బి. తరుణ్ 580, జి. మేధాశ్రీ 569, వై. అనితర 566, పి. స్నిగ్ధ 562, డి. శుభాంగి 561, వంటటి మార్కులతోపాటు నూరు శాతం ఫలితాలు సాధించారని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ, నిరంతర పర్యవేక్షణ, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో బోధన చేయటంతోనే ఈ ఫలితాలు సాధించామని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

విన్‌ఫీల్డ్ విద్యార్థుల విజయభేరి



విద్యార్థులతో 'విన్‌ఫీల్డ్' యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి (ఆంధ్రజ్యోతి): బుధవారం విడుదలైన పదోతరగతి ఫలితాలలో నగరంలోని విన్‌ఫీల్డ్ విద్యార్థుల విజయభేరి మోగించారని పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె. కిషోర్‌కుమార్, పోలవరపు. శ్రీకాంత్ తెలిపారు. పాఠశాలకు చెందిన బి. ఉదయ్‌కుమార్ 581, డి. నటాషా 576 వంటి అత్యుత్తమ మార్కులతోపాటు నూర శా తం పలితాలు సాధించామని తెలిపారు. 500ల మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 79 మంది, 70శాతానికి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 138 మంది ఉన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

మధు విద్యాలయం విజయకేతనం



కేక్ కట్ చేస్తున్న 'మధు' యాజమాన్యం

వైరా, (ఆంధ్రజ్యోతి): వైరాలోని మధు విద్యాలయం పదోతరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేసింది. ఈ పాఠశాలలో అత్యధికంగా ధనాలకోట వైష్ణవి వర్మ అనే విద్యార్థిని 587మార్కులు సాధించింది. శీలం దీప్తిరెడ్డి 569, ఉప్పర్ల శ్రావ్య 567, గారపాటి నాగమల్లేశ్వరి 564, షేక్.పయాజ్ 561సహా మరో 14మంది విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వైష్ణవి వర్మను యాజమాన్యం అభినందించి కేక్ కట్‌చేసి స్వీటు తినిపించారు. మధు విద్యాసంస్థల సెక్రటరీ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షుడు మల్లెంపాటి ప్రసాద్, కోశాధికారిగా నర్మద, ప్రిన్సిపల్ ఎన్.రాంబాబు, డీవీఆర్.చారి, ఎస్.రాజేంద్రప్రసాద్, కె.సౌజన్య, ఆల్విన్‌బాబు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


అంకురలో
ప్రపంచస్థాయి ఫెర్టిలిటీ సెంటర్

- ప్రకటించిన డైరెక్టర్ డాక్టర్ రాకేష్




డాక్టర్ రాకేష్


ఖమ్మం, ఎప్రిల్30(ఆంధ్రజ్యోతి): ఖమ్మం అంకుర ఆసుపత్రిలో ప్రపంచస్థాయిలో వైద్య సేవలు అందించేవిధంగా 9ఎం ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అంకుర సంస్థల డైరెక్టర్ డాక్టర్ రాకేష్. చల్ల గుల్ల ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో పేరుప్రఖ్యాతలు సంపాదించుకున్న అంకుర ఆసుపత్రిలో ఖమ్మం బ్రాంచి నందు అధునా తన సౌకర్యాలతో సెంటర్‌ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. దేశంలో 15 శాతం జంటలు వంధత్వంతో పోరాడుతున్నారనీ, 27.5 మిలియన్ల మంది గర్భం దాల్చడంతో సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. తెలంగాణలో సైతం ఈ తరహా సమస్యలు అత్యధికంగా ఉత్పన్నమవుతున్న తరుణంలో సంతానోత్పత్తి సంరక్షణతో పాటుగా పిల్లల అభివృద్ధికి అవసరమైన వైద్యసేవల అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, పూణే, భువనేశ్వర్‌లలోని అంకుర ఆసుపత్రులలో 9ఎం ఫెర్టిలిటీ సెంటర్లను ప్రారంభించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామనీ, ప్రస్తుతం ఖమ్మంలో కూడా ఆ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ఇకపై ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోని అంకుర అసుపత్రిలో ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్ మెంట్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.













ఎర్లీబర్డ్ లక్ష్యం రూ.10 కోట్లు.. వచ్చింది రూ.9.64 కోట్లు

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ముందస్తు ప్రాపర్టీ వసూళ్ల (ఎర్లీబర్డ్) లక్ష్యాన్ని చేరుకోవటంలో ఖమ్మం నగర పాలక రెవెన్యూ విభాగం వెనుకబడింది. గతేడాది కంటే వార్డు సభ్యులు, బిల్‌కలెక్టర్లు సంఖ్య పెరిగింది. వారిని పర్యవేక్షించాల్సిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కూడా పెరిగారు. కానీ కేఎంసీ అధికారులు సొంతంగా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాన్ని కూడా చేరుకోలేక పోయారు. గతేడాది ఎర్లీబర్డ్ పథకం ద్వారా రూ.9కోట్లు ఆదాయం లక్ష్యంగా పెట్టుకొని రూ.9.25 కోట్లు సాధించారు. ఈసంవత్సరం రూ.10కోట్లకుపైగా లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఏప్రిల్ 30రాత్రి వరకు అతికష్టం మీద రూ.9.64 కోట్లు మాత్రమే వసూలు చేశారు.

త్రివేణి విద్యార్థుల ప్రభంజనం



ఖమ్మంఖానాపురం హవేలి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570పైన, 200మందికి 550కి, 680మందికి 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఈఈ, ఎన్టీఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు.

సత్తాచాటిన ప్రైవేటు విద్యార్థులు

గీతాంజలి జైత్రయాత్ర



ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు జైత్రయాత్ర సాగించారని పాఠశాల కరస్పాండెంట్ టీవీ. అప్పారావు, డైరెక్టర్లు పద్మ, అరుణ్ తెలిపారు. డి.బిందుప్రియ 590, పి. ఫణీంద్ర 574, పి.ఉజ్వల 570, జి.వేదశ్రీ 566, ఎస్.దీపిక 563, మణికంఠ 557, డి.నామసహస్ర 556, సీహెచ్. జోత్స్న551, మి.జోషిత్ సాయివర్మ 550, సీహెచ్ సౌజన్య 550, వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. నూరుశాతం ఫలితాలు సాధించామని, 10 మందికిపైగా 550, 31మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు.

నిర్మల్‌హృదయ్‌లో ఉత్తమ ఫలితాలు



నిర్మల్‌హృదయ్ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ వంగా. సాంబశివారెడ్డి, డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. జి.లక్ష్మీ నివేదిత 581, ఎండి. రియా 579మార్కులతోపాటు 12 మందికి 550పైగా మార్కులు, 53 మందికి 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. పద్మజ, వి.శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీబీఎం విద్యార్థుల విజయభేరి



బీబీఎం పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారని పాఠశాల డైరెక్టర్ జి.కాంతారావు తెలిపారు. వై.సంజిత 583, ఎం.సదీర్ 581, డి.మీనాసాహితి 570, బి.వీహారికధన్యశ్రీ 566, పి భావితేజ 556, బి.జయవర్షిని 550 మార్కులు సాధించారని తెలిపారు.70శాతానికిపైగా విద్యార్థులు 500మార్కులకు పైగా సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగమణి, ప్రిన్సిపాల్ ఆర్. గోపాల్‌రావు పాల్గొన్నారు.

లిటిల్ ఇండియన్స్ విజయం



లిటిల్‌ఇండియన్స్ విద్యార్థులు విజదుంధుబి మోగించారని పాఠశాల యాజమాన్యం పి.జ్యోత్స్నశంకర్ తెలిపారు. పాఠశాలకు చెందిన బి.వర్షిత 573,ఎస్‌కే. ఆయేషా 571, బి.అలేఖ్య553 అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు.

బేబీమూన్ విద్యార్థుల ప్రతిభ



బేబీమూన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ కేసా. వీరన్న తెలిపారు. హాస్యప్రియ 555, శాంతిశరణ్య 554, నక్షత్ర 552 మార్కులు సాధించారన్నారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కేసా. భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టైనీటాట్స్ జయకేతనం



టైనీటాట్స్ పాఠశాల విద్యార్థులు జయభేరి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ శెట్టి.భాస్కర్ తెలిపారు. కె. మురళీ కృష్ణ, జి.విష్ణుప్రియ 548, యంవి.సిరిమల్లి 544, పి.టైటస్531, బి.మహేష్ 524, యస్‌కే.సిద్రజరీన్ 522, ఎస్.షణ్ముక సాయి 519, బి.రేవంత్ 508మార్కులు సాధించారు. 37మంది 500 పైగా, 9మంది 400పైగా మార్కులు సాధించారని తెలిపారు.

విద్యారణ్య నూరుశాతం ఫలితాలు



నగరంలోని తెలంగాణ విద్యారణ్య పాఠశాల నూరుశాతం ఫలితాలు సాధించిందని పాఠశాల చైర్మన్ డాక్టర్ పాపారావు తెలిపారు. ఆర్. జీవనశ్రీ 561, టి. సాయి 539, బి. పూజిత 534, కళ్యాణ్ 532 వంటటి మార్కులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

సెంచరీలో అత్యుత్తమ ఫలితాలు



సెంచరీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ డీవీఎస్. ప్రభాకర్ రావు తెలిపారు. ఎస్.సాయి తేజస్విని 581, కె. స్వాతి 573, బి. రామ్ చరణ్ 558, సిహెచ్. ప్రవీణ్ 557, కె. స్మరన్‌తేజ్ 555 మార్కులు సాధించారని తెలిపారు.

ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా శరత్‌కుమార్



ఖమ్మంసంక్షేమ విభాగం, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్‌జిల్లా కార్యదర్శిగా కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్‌ను నియమించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల అయనకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజికంగా అన్నికులాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ధనమ్మకు ఘన నివాళి



బిక్కసాని ధనమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

నేలకొండపల్లి, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): అభ్యుదయవాది, మూటాపురం గ్రామానికి చెందిన బిక్కసాని ధనమ్మకు ఘన నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన దశదిన కర్మలో ధనమ్మ చిత్రపటానికి పూలమాలలేసి మూటాపురం గ్రామప్రజలు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు రామ్మోహన్ ఉపాధ్యాయుడిగా పదవీవిరమణ పొందారు.. భర్త రంగారావు వామపక్షవాదిగా సేవలందిస్తున్నారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు గుడిమళ్ళ మధు, తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు చావా రమేష్, సీపీఐ నాయకుడు నంబూరు నారాయణ, బాగం నర్సింహారావు, సీపీఎం నాయకులు ఏలూరి రంగారావు, ఇంటూరి అశోక్, ఏపీటీఎఫ్ నాయకుడు ఎల్వీరెడ్డి, ఏపీటీఎఫ్ జిల్లా నాయకుడు తేజావత్ వెంగళరావు తదితరులతో పాటు బంధుమిత్రులు ఏలూరి మురళి, చావా వీరశేఖర్, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.


















రోడ్డు ప్రమాదంలో ఆంధ్రావాసులకు తీవ్ర గాయాలు

బోనకల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకీపురం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రా వాసులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల ఆగ్రహారం గ్రామానికి చెందిన గోదా మంగయ్య, అతడి మనవడు సతీష్‌లు కలిసి బైక్ పై బోనకల్ మండలం చిన్నబీరవల్లి గ్రామానికి వచ్చారు. అక్కడ నుంచి పెద్దబీరవల్లి గ్రామంలో జరిగే శుభకార్యానికి వెళ్తుండగా వైరా నుంచి బోనకల్ వైపుకు వస్తున్న కారు వారి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో తాత, మనవడికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారు నడుపుతున్న వ్యక్తి పరారు కాగా అందులో ప్రయాణిస్తున్న వారిని కిందకు దించి దేహశుద్ధి చేశారు.

'భూ భారతి'తో రైతులకు న్యాయం: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూ భారతితో రైతులకు న్యాయం జరుగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు బుధవారం తల్లాడలోని ఆర్బీ గార్డెన్స్‌లో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకు భూమికి విడదీయరాని బంధం ఉందని, రైతులకు అనేక సందర్భాల్లో భూమి అండగా ఉంటుందన్నారు. రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రగౌడ్, తల్లాడ తహసీల్దార్ వి.సురేష్‌కుమార్, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, సుధాకర్, మండల నాయకులు దీవెల కృష్ణయ్య, ప్రభాకరరావు, శ్రీనివాసరావు, రాయల రాము పాల్గొన్నారు.

సేవలే గుర్తింపును ఇస్తాయి


సీడీపీవోను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లి, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందించిన సేవలే గుర్తింపును ఇస్తాయని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల జిల్లా సంక్షేమ అధికారులు రామగోపాలరెడ్డి, వేల్పుల విజేత అన్నారు. పదవీ విరమణ చేసిన సత్తుపల్లి సీడీపీవో ఎస్.కనకదుర్గను స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఘనంగా సత్కరించారు. 35సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సీపీపీవోలు లక్ష్మీప్రసన్న, నిర్మలజ్యోతి, విజయకుమారి, ముత్తమ్మ, జయలక్ష్మీ, తార, సూపర్‌వైజర్లు మహాలక్ష్మీ, గంగాజలం, సుజాత, రమాదేవిలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వందశాతం ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలల ముందంజ


ధనదుర్గను అభినందిస్తున్న ఎంఈవో

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): 10వ తరగతి ఫలితాలలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉన్నాయి. కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కె.ధనదుర్గ 559మార్కులతో మండల ఫస్ట్ ర్యాంక్ సాధించింది. పది ఫలితాలలో మండలంలో మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కిష్టారం, తుంబూరు, కాకర్లపల్లి, ఎన్టీఆర్, సత్తుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలు వంద శాతం ఫలితాలు సాధించారు. మొత్తం 391మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 375 మంది పాస్ అవ్వగా 95.90శాతం ఉత్తీర్ణత నమోదైంది. అదేవిధంగా తెలంగాణ మైనార్టీ పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కే.వెంకటరామయ్య తెలిపారు. వీ.సాయిచరణ్ (558), కే.దీక్షిత్ (522), బీ.గణేష్ (512), కే.హరిఉపేంద్ర (508)ఉత్తమ ఫలితాలు సాధించగా 56మందిలో ముగ్గురు మాత్రమే ఫెయిల్ అయినట్లు తెలిపారు.

ప్రతిభ చాటిన వాణీ, వీవీ స్కూల్ విద్యార్థులు

సత్తుపల్లి: 10వ తరగతి ఫలితాలలో పట్టణంలోని వాణీ విద్యాలయం, వీవీ విద్యార్థులు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. 550కు పైగా 30 మంది, 500కు పైగా 78మంది మార్కులు సాధించినట్లు హెడ్‌మాష్టర్స్ గోరంట్ల వంశీకృష్ణ, గుంటక శేఖర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ వొగ్గు భగవాన్‌రెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, మందపాటి చిన్న మహేశ్వరి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలల హవా

వైరా: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ ఆధీనంలోని గురుకులాల్లో 99.3శాతం, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో 90.83శాతం ఉత్తీర్ణత సాధించి హవా కొనసాగించారు. గురుకుల పాఠశాలల్లో 297మందికిగానూ 295మంది(99.3శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో 218మందికిగానూ 198మంది(90.83శాతం)ఉత్తీర్ణులయ్యారు.

వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 73మంది పరీక్షలకు హాజరై నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 76మంది పరీక్షలు రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. బీసీ గురుకుల బాలికల పాఠశాల(ముసలిమడుగు)లో 70మంది విద్యార్థులు పరీక్షలు రాసి నూరుశాతం ఉత్తీర్ణులయ్యారు. పాలడుగు జడ్పీ ఉన్నత పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. 13మందికి మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణులై రికార్డు సృష్టించారు. మండలంలోని గరికపాడు, రెబ్బవరం పాఠశాలల్లో 96శాతానికిపైగా, సిరిపురం, వైరా జీహెచ్‌ఎస్‌లో 95శాతానికిపైగా ఉత్తీర్ణత సాధించారు. గరికపాడు హైస్కూల్లో 26మందికిగానూ 25మంది(96.15శాతం), రెబ్బవరం హైస్కూల్లో 27మందికిగానూ 26మంది(96.3శాతం), సిరిపురం హైస్కూల్లో 24మందికిగానూ 23మంది(95.83శాతం), వైరా ప్రభుత్వ హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియంలో 95.65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదే హైస్కూల్ తెలుగుమీడియంలో 16మందికిగానూ 13మంది(81.25శాతం), వైరా జడ్పీ బాలికోన్నత పాఠశాలలో తెలుగుమీడియంలో 26మందికిగానూ 23మంది (88.46శాతం), ఇంగ్లీష్‌మీడియంలో 20మందికిగానూ 17మంది(85 శాతం), గన్నవరం హైస్కూల్ ఇంగ్లీష్‌మీడియంలో 16మందికిగానూ 14మంది (87.5శాతం), గొల్లపూడి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియంలో 11మందికిగానూ 10మంది(90.91శాతం) ఉత్తీర్ణులయ్యారు.

వాణీవివేకానంద విద్యార్థుల ప్రభంజనం

పది పరీక్షా ఫలితాల్లో వైరాలోని వాణీ వివేకానంద విద్యాలయం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ చుండూరి వాణీ అభినందించారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల విజయకేతనం

ఏన్కూరు: పది ఫలితాలలో ఏన్కూరు గురుకుల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలో మొత్తం 267 మంది విద్యార్థులకు గాను 263 మంది ఉత్తీర్ణత సాదించారు. 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభచాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి అభినందించారు. తిమ్మరావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 38 మందికిగాను 38మంది పాసయ్యారు.

కారేపల్లిలో 98శాతం ఉత్తీర్ణత

కారేపల్లి: పదవతరగతి పరీక్షలలో మండలంలో 98శాతంకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 509మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా వారిలో 507మంది ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్‌గా మాధారం గ్రామానికి చెందిన డీఏవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని చాగంటి సాయి మాన్విక 574మార్కులతో టాపర్‌గా నిలిచింది. విద్యార్థులను ఎంఈవో ఎం.జయరాజ్ అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు

మధిరరూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాలలో మధిర మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మండలంలో మొత్తం 14 ప్రభుత్వ హైస్కూల్స్ ఉండగా మూడు పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

మూడు గురుకులాల్లో వంద శాతం ఫలితాలు

మధిర మండలం కృష్ణాపురం వద్ద గల ప్రభుత్వ ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించారుక. అలాగే మధిరలోని గురుకుల మైనారిటీ బీసీ గురుకుల పాఠశాలలో పదిలో 100శాతం సాధించాయి. కృష్ణాపురం వద్దగల మరో బీసీ గురుకుల పాఠశాలలో 98శాతం ఫలితాలుసాధించారు.

పినపాక జడ్పీ హైస్కూల్ ఘనత

తల్లాడ: పది ఫలితాలలో తల్లాడ మండలం పినపాక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు షేక్ ఆసిఫ్ 561 మార్కులు సాధించి మండల ప్రథమస్థానం పొందింది. ప్రతిభచాటిన విద్యార్థులను హెచ్‌ఎం నరసింహారావు అభినందించారు.

పదిలో సత్తా చాటిన విద్యార్థులు

కల్లూరు: మండలంలోని చంద్రుపట్ల ఉన్నత పాఠశాలలో ఎం.నితేష్‌నాయక్ 557, చెన్నూరు పాఠశాల నుంచి కీర్తివేణి 512 మార్కులు సాధించారు. తెలంగాణ గురుకుల బాలిక పాఠశాల నుంచి నాగశ్రావ్య 558, వై.ఉదయశ్రీ 557, ఎం.విజిత 540 మార్కులు సాధించారు.

పదిలో పెనుబల్లి విద్యార్థుల హవా

పెనుబల్లి: పెనుబల్లి మండలంలో పది పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులను ఎంఈవో అభినందించారు.

కొణిజర్ల మండలంలో పది ఫలితాలు

కొణిజర్ల: బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో సింగరాయపాలెంకు చెందిన గాజనబోయిన సంజన 532 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తెలంగాణ జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలలో యం.విద్యాసాగర్ 547 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు.

మండలంలోని ప్రై వేటు పాఠశాలలో మండల పరిధిలోని తనికెళ్లలో గల సెయింట్ ఆలోసీయస్ పాఠశాలకు చెందిన మేకల దీప్తి 570 మార్కులతో మండలం ప్రథమంగా నిలిచింది. ఆ పాఠశాలలో విద్యార్థులు వంద శాతం ఉతీర్ణత సా ధించారు. ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని తుమ్మలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 22 మంది విద్యార్థులు ఉండగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా తుమ్మలపల్లి ఉన్నత పాఠశాల నిలిచింది.

గురుకుల పాఠశాల విద్యార్థుల విజయకేతనం

ఏన్కూరు: పది ఫలితాలలో ఏన్కూరు గురుకుల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలో మొత్తం 267 మంది విద్యార్థులకు గాను 263 మంది ఉత్తీర్ణత సాధించారు. 98శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలో 74మంది గాను 74మందితో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రతిభచాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి అభినందించారు. తిమ్మరావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 38 మందికిగాను 38మంది పాసయ్యారు. కేజీబీవీలో 45 మంది బాలికలకు గాను 44మంది, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 41మందికి 38మంది , బాలికల ఉన్నత పాఠశాలలో 9మందికిగాను 9మంది పాసయ్యారు.

పది పరీక్షా ఫలిత్లాలో 95శాతం ఉత్తీర్ణత


ముదిగొండ: ముదిగొండ మండలంలో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రమణయ్య తెలిపారు. మండలంలో 450మంది విద్యార్థులకుగానూ 423మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన వివరించారు.

మండలంలో 16జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఉండగా పది పాఠశాలల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. మేడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవుల శ్రీమాన్యా 569మార్కులు సాధించగా, బాణాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చిలపా శ్రీనివాస్ 559, పమ్మి జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగడాల నవ్య 554మార్కులు సాధించారు. విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

గ్యాస్ లీక్ ప్రమాదంలో..
మూడుకు చేరిన మృతులు



తల్లాడ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలంలో గ్యాస్ సిలిండర్ లీకై అగ్రిప్రమాదం జరిగిన ఘటనలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా వారిలో ఇద్దరు కవలలు ఉన్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో గుత్తికొండ వినోద్‌కుమార్ (పండు) ఇంట్లో సోమవారం రాత్రి గ్యాస్‌సిలిండర్ లీకై అగ్రిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వినోద్‌కుమార్‌తో పాటు అతడి ఇద్దరు కవల కుమారులు వరుణ్(7), తరుణ్(7), అతడి నాయనమ్మ సుశీల(70), మేనకోడళ్ల గంత్రు ప్రిన్సి, లిమ్సీ తీవ్రగా గాయపడ్డారు. ఆరుగురిని చికిత్స కోసం ఖమ్మం, హైదరాబాదు తరలించారు. మంగళవారం ఉదయం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుశీల(70), హైదరాబాదు నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణ్(7) మృతిచెందారు. ఇదిలా ఉండగా మంగళవారం అర్ధరాత్రి హైదరాబాదు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వరుణ్(7) కూడా మృతిచెదాడు. ఒక్కరోజు వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. గ్యాస్‌సిలిండర్ లీక్ ఘటనలో మృతిచెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి బుధవారం రాత్రి మిట్టపల్లి గ్రామంలో ఒకేసారి అంత్యక్రియలు నిర్వహించారు.



మాజీ సర్పంచ్ బీవీఆర్‌కు పలువురి నివాళి


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వైరా, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వైరా మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వరరావు నాల్గో వర్ధంతిని బుధవారం స్థానిక క్రాస్‌రోడ్డు వద్ద నిర్వహించారు. బొర్రా చిత్రపటానికి ఆయన కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు రాజకీయ నేతగా, ప్రజాప్రతినిధిగా బొర్రా వెంకటేశ్వరరావు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. బొర్రా తనయుడు రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, మునిసిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతరాములు, నాయకులు ధార్న రాజశేఖర్, పణితి సైదులు, వీరంశెట్టి సీతరాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ బీడీకే.రత్నం, బోళ్ల గంగారావు, మచ్చా బుజ్జీ, ఇటుకల మురళీ, షేక్.రహీం, కట్ల సంతోష్, పాలేటి నర్సింహారావు పాల్గొన్నారు.

అర్జున్‌రావు కుటుంబానికి పరామర్శ

కల్లూరు, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు పోట్రు అర్జున్‌రావు తండ్రి పోట్రు భద్రయ్య ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్‌తో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా భద్రయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి, కుటుంబ సభ్యులైన అర్జున్‌రావు, హనుమంతరావు, చక్రవర్తిలకు సానుభూతి సంతాపం తెలిపారు.

బోనకల్ మండల వ్యాప్తంగా 92 శాతం ఉత్తీర్ణత

బోనకల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పది పరీక్షా ఫలితాల్లో గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, సాంఘీక సంక్షేమ, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 472 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 434 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 92 శాతం ఫలితాలు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విభాగంలో రావినూతల విద్యార్థి పి. శ్రీవల్లి 531 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ముష్టికుంట్ల పాఠశాల విద్యార్థి డి. విమల 527 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. బ్రాహ్మణపల్లి. మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎంజేపీ విద్యార్థి తేజ 552, సిహెచ్ సాత్విక్‌లు 542 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీ అజ్మీర సంధ్య 515 మార్కులు సాధించింది. గ్రామీణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటడంతో వారిని ఎంఈవో దామాల పుల్లయ్య ప్రత్యేకంగా అభినందించారు.

పదిలో 94 శాతం ఉత్తీర్ణత

చింతకాని: చింతకాని మండల వ్యాప్తంగా పదవ తరగతిలో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. 458 విద్యార్థులకు గాను 431 మంది ఉత్తీర్ణులయ్యారు. కొదుమూరు, మత్కేపల్లి, చిన్నమండవ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. చింతకాని ఉన్నత పాఠశాల విద్యార్థిని యమున 552 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, కొదుమూరు పాఠశాలకు చెందిన గగన్య 533 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ 569 ఎండీ సోహెల్ గ్లోబల్ పాఠశాల, ద్వితీయ 562 సాయిపూజ శ్రీ ఆదర్శ పాఠశాల సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

పది పరీక్షా ఫలిత్లాలో 95శాతం ఉత్తీర్ణత

ముదిగొండ: ముదిగొండ మండలంలో పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రమణయ్య తెలిపారు. మండలంలో 450మంది విద్యార్థులకుగానూ 423మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన వివరించారు. మండలంలో 16 జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఉండగా పది పాఠశాలల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. మేడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవుల శ్రీమాన్యా 569 మార్కులు సాధించగా, బాణాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చిలపా శ్రీనివాస్ 559, పమ్మి జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగడాల నవ్య 554 మార్కులు సాధించారు.

'త్రివేణి' విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి. వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. 593, 590, 587, 586, 584, 583, 582, 581, 580మార్కులు సాధించారని తెలిపారు. 61మందికి 570 పైన, 200 మందికి 550కి, 680 మందికి 500లకు పై గా మార్కులు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన ఐఐటీ, నీట్, జేఎస్‌వో, ఎన్టీఎస్ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా బోధన చేస్తున్నామన్నారు.